## క్లుప్తంగా

### ముగిసిన యోగా తరగతులు



పాల్గొన్న యోగా సాధకులు

**శ్రీకాకుళం కల్చరల్:** పెద్దపాడులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ సెంటర్‌లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న హ్యాపీనెస్ యోగా తరగతులు శనివారంతో ముగిశాయి. టీచర్ దేసూళ సురేంద్ర వామప్, పలురకాల భంగిమలలో యోగాసనాలతో పాటు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, సుదర్శన్ క్రియను చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదర్శన క్రియ వలన మానసిక, ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సత్సంగంలో చౌదరి శ్రీనివాస్, ఉమాదేవి బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏవోఎల్ టీచర్ వారణాసి సందీప్, వలంటీర్లు శ్రీనివాసరెడ్డి, రూపవతి, రామ్మోహన్ ఉన్నారు.

### 13న హుండీల ఆదాయం లెక్కింపు

**శ్రీకాకుళం కల్చరల్:** గుజరాతీపేటలోని నారాయణ తిరుమల కొండపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని ఈనెల 13వ తేదీన లెక్కించనున్నటుట ఆలయ ఈవో శ్యామలరావు శనివారం తెలిపారు. భక్తులు సమర్పించిన హుండీలను దేవాలయ అనువంశిక ధర్మకర్త, భక్తులు, అర్చకుల, దేవదాయశాఖ అధికారుల సమక్షంలో తెరచి ఆదాయాన్ని లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

### వెంకన్నకు తులసి మాలలతో అలంకరణ



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**శ్రీకాకుళం కల్చరల్:** స్థానిక చిన్నబజారులోని దూదివారి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామిని రకరకాల పూలు, తులసి మాలలతో అలంకరణ చేశారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈవో మాధవి పాల్గొన్నారు.

### అన్నసమారాధన

**ఎచ్చెర్ల క్యాంపస్:** ముద్దాడ గ్రామంలో గల శివాలయంలో మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ ఆవరణలో అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**జి.సిగడాం:** మహాశివరాత్రి సందర్భంగా శనివారం మండలం పరిధిలో డీఆర్‌వలస, ఎందువ, బాతువ, జి.సిగడాం, మద్రివలస, తదితర గ్రామాల్లో అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ



పట్టాలు అందజేస్తున్న దృశ్యం

**శ్రీకాకుళం రూరల్:** వప్పంగి గ్రామంలోని లబ్ధిదారులకు శనివారం ఇంటి పట్టాలను స్థానిక సచివాలయంలో నాయకులు అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన పట్టాలను అందించారు. కార్యక్రమంలో చల్లా రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు క్రిష్ణమూర్తి, పెద్దిన ఉమ, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

### పౌష్టికాహారంపై అవగాహన



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ యోగీశ్వరి

**శ్రీకాకుళం అర్బన్:** గూణపాలెం సెక్టార్ పరిధిలోని కమలానివాస్ మెర్గడు అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.యోగీశ్వరి గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురవ్వకుండా తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కె.కల్యాణి, ఇందుమతి, హెల్పర్‌లు హెచ్.విజయలక్ష్మి, హసీనా ఉన్నారు.

# విపక్షాలన్నీ ఏకమైనా జగన్‌ను ఓడించలేవు

- వైఎస్సార్ చేయూత సభలో మంత్రి ధర్మాన



కంప్యూటర్ ద్వారా నగదును మహిళల అకౌంట్లకు జమ చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, అధికారులు

**శ్రీకాకుళం రూరల్:** రానున్న ఎన్నికల్లో విపక్షాలన్నీ ఏకమైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించలేవని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. భవిష్యత్‌తరాలకు బంగారు బాట వేసేందుకు జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. సింగుపురం గ్రామంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీకాకుళం రూరల్ మండంలోని 20 గ్రామాలకు చెందిన 5,478 మహిళలకు.. ఒకొక్కరికీ రూ.18,750 చొప్పున రూ. 10,27,12,500 నగదును డీఆర్‌డీఏ అధికారుల సమక్షంలో మహిళల బ్యాంకు అకౌంట్లలో జమచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో చంద్రబాబుకు పగటి కలలే మిగులుతాయన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. పాదయాత్రలో మహిళల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తామన్న జగన్ తన మాటను నిలబెట్టుకున్నారన్నారు. కానీ ప్రతిపక్ష నేత చంద్రబాబు ఐదు సంవత్సరాల్లో ఐదు రకాలుగా మాటలు మార్చిన విషయాన్ని ధర్మాన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వంలోనే డ్వాక్రా రుణాల చెల్లింపునకు ప్రాధాన్యం ఇచ్చి ఆ మొత్తాలను బ్యాంకులకు చెల్లించినట్లు వివరించారు. ఇల్లాలి గౌరవం పెంచేలా మహిళల పేరుమీదే అన్ని పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పొరపాటున చంద్రబాబుకు అధికారం ఇస్తే మహిళల పేరిట ఉన్న పథకాలకు సంబంధించిన నగదును ఆయన అకౌంట్లలోకి మళ్లించుకుంటారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ఐదేళ్లలో ఏక్కడా అవినీతికి తావులేకుండా, మధ్యవర్తిత్వం లేకుండా అన్ని సంక్షేమ పథకాలను బ్యాంకుల ద్వారానే అందించినట్లు తెలిపారు. జిల్లాలో రూ. నాలుగు వేల కోట్లతో మూలపేట పోర్టు నిర్మాణం జరుగుతోందని, అలాగే భోగాపురం పోర్టు నిర్మాణం, ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్‌ను రూ.380 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇవి పూర్తయితే స్థానికంగా ఉన్న మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ.. గత టీడీపీ దగాకోరు ప్రభుత్వమని, మరోసారి మాయమాటలతో ముంచేందుకు వస్తోందన్నారు. ఆ పార్టీ నాయకుల మాటలను ఎవ్వరూ నమ్మవద్దన్నారు. పొరపాటున టీడీపీకి ఓటు వేస్తే మనం సంక్షేమ పథకాలకు దూరం అవుతామన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలన్నా, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు నడవాలన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలన్నారు. ఈ ప్రభుత్వంలో మధ్యవర్తిత్వతం లేకుండా అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీను, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, పార్టీ నాయకులు చల్లా రవికుమార్, గుండ ఆదిత్యానాయుడు, బగ్గు అప్పారావు, నక్క శంకర్, గుండ మోహన్, బాణ నర్సింగరావు, ఎంపిడివో సతీష్, ఎపిఎం సుజాత ఉన్నారు.



కార్యక్రమానికి హాజరైన మహిళలు

# నగరాభివృద్ధే లక్ష్యం: మంత్రి ధర్మాన



రోడ్డు నిర్మానానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** శ్రీకాకుళం నగర అభివృద్ధే తమ లక్ష్యమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బలగలో నాగావళి నది గట్టుపై రూ 1.23 కోట్లతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాకుళం అభివృద్ధికి తామెప్పుడు కట్టుబడి ఉన్నామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. వీటన్నింటిని చూడలేని టీడీపీ నేతలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని.. వాటిని ప్రజలెవ్వరు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఏమి చేయాలో తెలియక సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఎల్లో మీడియా సహకారంలో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నగరంలో ఏ మౌలిక సౌకర్యాలు కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమన్న విషయాన్ని గమనించాలన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా, నాయకులు సాధు వైకుంఠరావు, బలగ గణపతి పట్నాయక్, టంకాల బాలకృష్ణ, వరుదు విజయ్, ఎండ రమేష్ పాల్గొన్నారు.

# నెరవేరిన సొంతింటి కల

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** ప్రతి ఒక్కరికీ జీవితంలో రెండు కలలు ఉంటాయని.. అందులో ఒకటి ఇల్లు, రెండు పెళ్లి అని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. పేదొడి సొంతింటి కల నెరవేర్చింది మాత్రం సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. నగరంలోని నానుబాలు వీధి 24వ డివిజన్ ఇన్‌చార్జి ఊడి సంజన ఆధ్వర్యంలో 248 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదోడికి ఇంటి పట్టా ఇస్తున్న సమయంలో వారి కళ్లలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇంటి నిర్మాణానికి రూ 1.80 లక్షలు ఇచ్చి సొంతింటి కల నెరవేరుస్తున్నామన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారానే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నామని.. వారికి మీ అందరి అభిమానం అందించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి ధర్మాన ప్రసాదరావుకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఊడి సునిత, వరుదు విజయ్, తోట తారక్, గద్దిబోయిన కృష్ణయాదవ్, వానపల్లి రమేష్, ఈశ్వరరావు ఉన్నారు.



పట్టాలు అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

# ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం

**గార:** రానున్న కాలంలో ప్రకతి వ్యవసాయమే శ్రీరామరక్షగా మారుతుందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర అగ్రిమిషన్ మెంబర్, ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శనివారం శాలిహుండం గ్రామంలోని ప్రకతి వ్యవసాయం చేసే రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్లాస్టిక్ డ్రమ్ములను పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి అవసరమైన కషాయాలు, గణజీవామృతాలు వంటివి పొలం వద్ద తయారు చేసుకోవడానికి డ్రమ్ములు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ డీపీఎం రేవతి, రాష్ట్ర నాటక అకాడమి డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ గుండ అమ్మలు, భాస్కరరావు, కొంక్యాన ఆదినారాయణ, శిమ్మ ధర్మరాజు, కోట రామారావు, చింతల గడ్డెయ్య పాల్గొన్నార.



డ్రమ్ములు అందజేస్తున్న ఎంపీపీ రఘురామ్

# సీఎం జగన్‌తోనే మహిళా సంక్షేమం

**నందిగాం:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళా సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. హరిదాసుపురంలో స్థానిక సర్పంచ్ కణితి ధనలక్ష్మి అధ్యక్షతన సచివాలయాల పరిధిలోని వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్, గృహసారథులు, వలంటీర్లు, పలువురు మహిళలతో వైఎస్సార్ చేయూత, ఆసరా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలను నేరుగా మహిళల ఖాతాలకు జమ చేశారన్నారు. ఆసరా, చేయూత, వంటి పథకాలు మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా, సమాజంలో గౌరవం పెరిగేలా చేశారని అన్నారు. జగన్ మరో మారు ముఖ్యమంత్రి అయితే మహిళలకు మరిన్ని పథకాలు అందజేస్తారని అన్నారు.రానున్న ఎన్నికల్లో టెక్కలి అసెంబ్లీ, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అండగా ఉండి వారి విజయాలకు సహకరించాలని కోరారు. అనంతరం పథకాలు పొందిన మహిళలతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, యర్ర చక్రవర్తి, కింతల ధర్మారావు, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి రామచంద్రుడు, పోలాకి మోహనరావు, చిన్ని జోగారావు, అట్టాడ శ్రీనివాసరావు ఉన్నారు.

### ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

**ఎచ్చెర్ల క్యాంపస్:** ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఎచ్చెర్ల తహసీల్దార్ వి.శ్యామ్‌కుమార్ అన్నారు. ఎస్‌ఎం పురం ఏపీ గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణాలు చేపడుతున్నారని ప్రిన్సిపాల్ పి.శివప్రసాద్ గతంలో స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అధికారులు పనులు నిలిపివేశారు. మళ్లీ పనులు ప్రారంభించగా.. తహసీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో భాస్కరరావు, పోలీసులు నిర్మాణం వద్దకు శనివారం చేరుకుని నిలిపివేశారు. కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రాథమికంగా సర్వే నిర్వహించారు. మళ్లీ పూర్తిస్థాయిలో సర్వే చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

### గ్రామీణ ప్రాంతాల ప్రగతికి కృషి చేయాలి

**ఎచ్చెర్ల క్యాంపస్:** విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల ప్రగతికి కృషిచేయాలని ధర్మవరం సర్పంచ్ అల్లు కన్నబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్–2 ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక జాతీయ సేవా పథకం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగుతుంది. శిబిరం ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రత, అంటు వ్యాధులు, విద్య, వైద్యం వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏడు రోజులుపాటు నిర్వహించే శిబిరానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓ డి.తాతారావు మాట్లాడుతూ పలు అభివృద్ధి, సమాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ బగ్గు రాజారావు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు ఆర్.రమేష్, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జి.సిగడాం:** మండలంలోని చెట్టుపొదిలాం వెళ్లే ఫీడర్ పరిధిలో ఆదివారం మరమ్మతులు చేయనున్నామని విద్యుత్ శాఖ ఏఈఈ కె.తిరుపతిరావు శనివారం తెలిపారు. డీఈఈ ఎస్.బయ్యంనాయుడు ఆదేశాల మేరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తామన్నారు. నడిమివలస, జి.సిగడాం, ఎస్.పి.ఆర్.పురం, దేవరవలస, చెట్టుపొదిలాం, ఎందువ, గెడ్డకంచరాం, సేతుభీమవరం, వెలగాడ, వెంకయ్యపేట, జగన్నాధవలస, గొబ్బూరుతోపాటు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు.

### వాలీబాల్ టోర్నీ విజేత మహార్తాపురం



విన్నర్, రన్నర్ జట్లతో ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్

**కొత్తూరు:** మండలంలోని గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీ మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మండలంలోని మహార్తాపురం గ్రామానికి చెందిన వాలీబాల్ జట్టు విన్నర్‌గా, నివగాం జట్టు రన్నర్‌గా నిలిచాయి. విజేతలకు ఈ నెల 10 తేదీన లబ్బ గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ చేతులు మీదుగా ట్రోఫీలు అందజేస్తామని ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్ చెప్పారు. టోర్నమెంట్‌లో 11 జట్లు పాల్గొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# నేత్రపర్వం.. లింగోద్భవ మహోత్సవం



నాగావళి తీరాన 11 అడుగుల శివలింగానికి పుష్పాభిషేకం



పాల్గొన్న భక్తులు

**శ్రీకాకుళం కల్చరల్:** శివరాత్రి మహోత్సవంలో భాగంగా శనివారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో శివుని ఊరేగింపు, లింగోద్భవ మహోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామిని మహానందీశ్వర వాహనంపై ఉంచి.. పూలతో అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాలకు చెందిన ఉత్సవమూర్తులను వాహనాలపై ఉంచి ఊరేగింపుగా మేళతాళాలతో ఏడురోడ్ల కూడలి వద్దకు చేర్చారు. గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామి, కొన్నావీధిలోని భీమేశ్వర స్వామి, బొడెమ్మకోవెలలోని జీవేశ్వరస్వామి ఉత్సవమూర్తులను సంప్రదాయంగా ఊరేగింపు చేసి ఏడురోడ్ల కూడలి వద్దకు తీసుకువచ్చారు. ఒకేచోటకు చేర్చిన స్వామివార్లను భక్తులు దర్శనం చేసుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయాల అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మ, పెంట శ్రీనివాసశర్మ, గంట చిన్న రామమూర్తి, ఉమామహేశ్వరరావు ఉన్నారు.

**లింగోద్భవ సమయంలో..**

నాగావళి తీరాన ఉన్న బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయం ఆధ్వర్యంలో లింగోద్భవ కాలంలో 11 అడుగుల మృత్తికా శివలింగానికి పుష్పార్చనలు, జలాభిషేకం, ద్వాదశ హారతి సేవలను పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో జరిగాయి. శివరాత్రి మహోత్సవంలో భాగంగా అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామివారిని బియ్యంతో అభిషేకించారు. ఉమారుద్రకోటేశ్వరస్వామికి మహన్యాస పూర్వక ఏకాదశవార మహారుద్రాభిషేకం, వంద కేజీల బియ్యంతో పూజలు, లక్ష బిళ్వార్చన, అమ్మవారికి కుంకుమార్చనలు జరిగాయి. అలాగే నక్కవీధి ఉమాజటలేశ్వరస్వామికి బియ్యంతో అభిషేకాలు, పూజలు చేశారు.



ఉమారుద్రకోటేశ్వరుని నంది వాహనంపై ఊరేగిస్తున్న దృశ్యం



లింగోద్భవ సమయంలో బియ్యంతో ఉమారుద్రునికి అలంకరణ



ఉమాజటలేశ్వరస్వామికి లింగోద్భవ సమయంలో బియ్యం, పూలతో అర్చనలు

**గార:** మహాశివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం అర్ధరాత్రి తర్వాత లింగోద్భవం వైభవంగా నిర్వహించారు. శిమ్మపేటలోని ఉమారామలింగేశ్వర ఆలయంలో పూజారులు పెద్దపాటి ఈశ్వరరావు, మూర్కాళ్ల భోగేశ్వరరావు, లక్ష్మణరావు, శంకరరావు తదితరుల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను భక్తితో చేపట్టారు. మంత్రోచ్ఛరణల నడుమ శివలింగంపై బియ్యంతో అర్చన చేసి పూర్తిగా కప్పివేశారు. ముందుగా రుద్రాభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై, భజన కమిటీ సభ్యులు భజన కార్యక్రమం నిర్వహించారు.



గార: లింగోద్భవం జరుగుతున్న దృశ్యం

# సైనికుల్లా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.వి.స్వరూప్

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** గత ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం కోసం యువత ఎంతో కష్టపడి పనిచేశారని.. ఆ దిశగానే త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్ కోరారు. శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో నియోజకవర్గస్థాయి యువజన విభాగంతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ.. టీడీపీ ఐదేళ్ల పాలనలో కేవలం 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా సచివాలయ, ఆరోగ్య శాఖలో 2.20 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేనితనంతో యువతను తప్పుదోవపట్టించేందుకు తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. 50 రోజులు యజ్ఞంలా భావించి ప్రతి ఒక్క యువ నాయుకుడు వందమంది యువ సైనికులను తయారు చేయాలన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 50 పంచాయతీలు, 50 డివిజన్లకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ అధ్యక్షులు ఒక్కొక్కరు 20 మంది చొప్పున తన పరిధిలో నియామకం చేయాలని నిర్ణయించామన్నారు. రానున్న రోజుల్లో రెండు వేల మందితో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. యువత అంతా కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన గెలుపునకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండ హరీష్, గార మండల అధ్యక్షుడు సూర్యారావు, శ్రీకాకుళం రూరల్ అధ్యక్షుడు రాయిపాడు శ్రీను, కార్పొరేషన్ క్లస్టర్–1, 2 నాయకులు టంకాల బాలకృష్ణ, కర్నేన హరి పాల్గొన్నారు.